హోలీ రోజే నామకరణం

లోక్యాతండాలో ప్రత్యేకం
మూడ్రోజుల హోలీ వేడుకలు ప్రారంభం

లోక్యాతండాలో కోలాటం చేస్తున్న గిరిజనులు

కూసుమంచి, మార్చి 14 : హోలి అనేది ఒక్క రోజు జరుపుకునే పండుగే. కానీ ఇక్కడ మాత్రం మూడు రోజులపాటు జరుపుకుంటారు. గత సంవత్సరం హోలీ నుంచి ఈ సంవత్సరం హోలీ వరకు ఆ తండాలో పుట్టిన పిల్లలందరికీ ఈ హోలీ వేడుకల్లో మాత్రమే నామకరణం చేస్తారు. ఇదే ఇక్కడి ప్రత్యేకత. ఇక్కడ జరిగే వేడుకలను చూసేందుకు చుట్టుపక్కల తండాలు, గ్రామాల నుంచి కూడా వేలాదిగా ప్రజలు తరలివస్తారు. ఆ ప్రత్యేకత కలిగిన గ్రామమే లోక్యాతండా. కూసుమంచి మండలంలో ఉన్న ఈ గ్రామంలో శుక్రవారం సాయంత్రం హోలీ వేడుకలు మొదలయ్యాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా ఈ తండాలో గడిచిన ఏడాది కాలంలో జన్మించిన పిల్లలందరికీ శనివారం నామకరణం చేస్తారు. ఇందులో భాగంగా తండాలో ఈ ఏడాదిలో పిల్లలు పుట్టిన ఇంటికి వెళ్లి కోలాటం వేస్తారు. రెండో రోజు డూండ్ ఆడి కామదహనం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. మూడోరోజు రంగుల పండగ జరుపుకుంటారు. మూడో రోజు వేడుకలను చూసేందుకు వేలాదిగా ప్రజలు తరలిరావడంతో లోక్యాతండా మొత్తం జన సందోహంగా కన్పిస్తుంది. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఉద్యోగులు ఈ మూడు రోజులు స్వగ్రామంలో జరిగే వేడుకలకు హాజరవుతారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేసిన ట్రస్టు సభ్యులు

సత్తుపల్లిటౌన్, మార్చి14: నవచైతన్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నున్నా నాగేశ్వరరావు కుమారుడు నున్న చరణ్‌శ్రీ పుట్టిన రోజు సందర్భంగా జడ్పీజీహెచ్ఎస్‌లో టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రిని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలు బాగా చదువుకొని దేశాభివృద్ధిలో కీలక పాత్రపాదారులు కావాలని ఆకాంక్షించారు. పాఠశాలకు ఆర్థిక సాయం అందించిన కల్లూరు మండలం పెద్దకోరుకోండి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ నున్న నరేష్– లావణ్యదంపతులకు, నవచైతన్య చారిటబుల ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతకు నాయకుల పరామర్శ

శ్రీనివాసరావును పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోనకల్లు, మార్చి 14: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, రైతు సంఘం మండల అధ్యక్షుడు కాకాని శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మధిర నాయకుడు మొండితోక జయాకర్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు శుక్రవారం శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి అతడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు కొతారి రాఘవరావు, గద్దల స్వామి, ఇటికాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆదిలక్ష్మికి ఉత్తమ ఏడబ్ల్యూటీ అవార్డు

ఉత్తమ ఏడబ్ల్యూటీ అందుకుంటున్న ఆదిలక్ష్మి

ఎర్రుపాలెం, మార్చి 14: ఐసీడీఎస్ మధిర ప్రాజెక్టులోని ఎర్రుపాలెం మండలం లక్ష్మీనగర్ అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న డీ.ఆదిలక్ష్మి ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ (ఏడబ్ల్యూటీ)గా ఎంపికయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ఆమెను ఖమ్మం కలెక్టరేట్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమక్షంలో ఐసీడీఎస్ అధికారులు సన్మానించి అవార్డును, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఐసీడీఎస్ అధికారులు బాలాత్రిపురసుందరి, కృష్ణశ్రీ, సునీత, సరిత పాల్గొన్నారు.

జిల్లాలో కోలాహలంగా హోలీ సంబురాలు

ఖమ్మంరూరల్ : ఏదులాపురం మున్సిపాలిటీలో హోలీ వేడుకల్లో కాలనీవాసులు

కూసుమంచిలో పాల్గొన్న యువకులు

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలులో రంగులు చల్లుకుంటున్న యువత

ముదిగొండలో..

వైరా టౌన్: హోలీ ఆడుతున్న చిన్నారులు

పెనుబల్లి : నృత్యాలు చేస్తున్న మహిళలు

సత్తుపల్లి టౌన్ : హోలీ వేడుకలో పాల్గొన్న ఉవ్వా విజయబాబు

కారేపల్లిలో..

ఖమ్మం నగరంలో..

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ కక్షపూరితమే..

బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

మణుగూరు టౌన్, మార్చి 14 : అసెంబ్లీ సమావేశాల నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం కక్షపూరితమేనని, ఇది ముమ్మాటికీ చీకటి రోజు అని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ దుర్మార్గమైన చర్య అని, ఆయనను సస్పెండ్ చేయడం అంటే ప్రజా గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. దీనిని నిరసిస్తూ ఈరోజు, రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకత్వం పిలుపునిచ్చిందని, ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి ఒక కనువిప్పు కలిగించేలా చేయాలని రేగా కోరారు.

స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశానికి ఆహ్వానం

దమ్మపేట, మార్చి 14: ప్రభుత్వ గిరిజన మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని(బాలురు), కాచనపల్లి(బాలికలు)లో వచ్చే విద్యాసంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశానికి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల స్థాయి బ్యాటరీ టెస్ట్ ఈ నెల 17న మండలంలోని అంకంపాలెం పాఠశాలలో ఉంటుంది. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలతో హాజరుకావచ్చని పేర్కొన్నారు. ఆగస్టు 31 నాటికి 9 నుంచి 11 ఏళ్ల మధ్య వయసు ఉండి, ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

సహాయం అందిస్తున్న స్నేహితులు

ముదిగొండ, మార్చి 14: తమతో కలిసి చదువుకున్న మిత్రుడి కుటుంబానికి అతడి స్నేహితులు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని కమలాపురానికి చెందిన కుక్కల సామేలు 2003లో ఖమ్మంలోని సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టల్లో ఉండి చదువుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన అతడు తరువాత క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈ నెల ఒకటో తేదీన మృతిచెందాడు. చికిత్స కోసం అతడి కుటుంబ సభ్యులు పెద్ద మొత్తంలో ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సామేలు హాస్టల్ బ్యాచ్ స్నేహితులు శుక్రవారం అతడి ఇంటికి చేరుకొని రూ.12 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. స్నేహితులు జినక వెంకటేశ్వర్లు, నారపోగు నవాబు, రాము, రామకృష్ణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య

వెంకటేశ్వరరావు (ఫైల్)

ఎర్రుపాలెం, మార్చి 14 : అప్పుల బాధలు భరించలేక గడ్డిమందు తాగి ఓ రైతు బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, మృతుడి బంధువుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు (37) తనకున్న రెండున్నర ఎకరాల పొలంతోపాటు మరో ఐదు ఎకరాలను కౌలుకు తీసుకొని మిర్చి పంట వేశాడు. ఈ పంట సాగు కోసం, ఇతర కుటుంబ అవసరాల కోసం సుమారుగా రూ.21 లక్షల వరకూ అప్పులు తెచ్చాడు. అయితే ఈ ఏడాది మిర్చి పంటకు కూడా సరైన ధర లేనందున ఈ మొత్తం అప్పులను తీర్చలేనేమోనని భార్య వద్ద కూడా పలుమార్లు మదనపడ్డాడు. అదే బెంగతో ఈ నెల 7న ఉదయం పొలం వద్ద గడ్డిమందు తాగి ఇంటికి వచ్చాడు. మంచంపై పడుకొని అపస్మారక స్థితికి వెళ్లాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే ఖమ్మంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్సకు స్తోమత కూడా లేకపోవడంతో మరుసటి రోజు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. శుక్రవారం మృతుడి భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పీ.వెంకటేశ్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

కొనసాగుతున్న సైలోబంకర్ బాధితుల ఆందోళన

దీక్ష చేస్తున్న అంబేద్కర్‌కాలనీవాసులు

సత్తుపల్లిటౌన్, మార్చి14: మండలంలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ కాలనీ వాసులు చేపట్టిన దీక్షలు సైలోబంకర్ నుంచి వెదజల్లే కాలుష్యం కారణంగా తమ ప్రాణాలు పోతున్నాయంటూ 32 రోజుల నుంచి దీక్ష చేపట్టారు. కాలనీకు చెందిన ప్రజలు ప్రతిరోజు దీక్షలో పాల్గొంటున్నారు. సింగరేణి సంస్థ తమ ప్రాణాలను తీస్తుందని ఆవేదన చెందుతున్నారు. స్పష్టమైన హామీ వచ్చే వరకు దీక్ష విరమించమని చెబుతున్నారు. దీక్షలో కుర్చొన్న వారిలో కడారి మదీన, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, పాలకుర్తి మణిబాబు, కొండ నాగరత్నం, వాడవల్లి నాగమణి, వాడవల్లి అరుణ, కొత్త సాంబయ్య, కిష్టపాటి కోటిరెడ్డి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పెనుబల్లి, మార్చి 14: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని బయ్యన్నగూడెం గ్రామం వద్ద శుక్రవారం చోటు చేసుకున్నది. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన చెరుకూరి పూర్ణచంద్రరావు తిరువూరు నుంచి బయ్యన్నగూడెం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా కొత్తగూడెం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమదంలో పూర్ణచంద్రరావుకు గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

లచ్చమ్మ (ఫైల్)

ముదిగొండ, మార్చి 14: శతాధిక వృద్ధురాలు గుర్రం లచ్చమ్మ (102) శుక్రవారం మృతిచెందారు. మండలంలోని న్యూ లక్ష్మీపురానికి చెందిన లచ్చమ్మ 100 ఏళ్లకు పైబడిన వృద్ధురాలిగా గ్రామంలో గుర్తింపు పొందింది. చనిపోయే వరకూ కూడా ఆమె తన పనులు తాను చేసుకునేది. ఈ క్రమంలో రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందింది.

రైతుకు పాము కాటు

మధిర (చింతకాని), మార్చి 14: చింతకాని మండల కేంద్రానికి చెందిన రైతు దరిపల్లి వెంకటేశ్వర్లు పాముకాటుకు గురయ్యాడు. తాను సాగు చేసిన వరిపొలంలో శుక్రవారం ఎరువులు చల్లుతుండగా అతడిని పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తండ్రిని కొడుకుకు అప్పగించిన పోలీసులు

తండ్రిని కొడుకుకు అప్పగిస్తున్న పోలీసులు

మధిర, మార్చి 14: భార్యతో ఘర్షణ పడి ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తిని మధిర పోలీసులు గుర్తించారు. శుక్రవారం అతడిని తన కొడుకుకు అప్పించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం–3 టౌన్ ప్రాంతానికి చెందిన డీ.శ్రీనివాసరావు తన భార్యతో గొడవ పడి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఈ విషయం తెలుసుకొని కొడుకు సాయికుమార్ 100కు కాల్ చేసి తండ్రి శ్రీనివాసరావు గురించి పోలీసులకు తెలిపాడు. అతడుఇచ్చిన సమాచారం మేరకు మధిర పట్టణ ఎస్‌హెచ్‌వోగా వ్యవహరిస్తున్న ఐపీఎస్ కొట్టే రిత్విక్‌సాయి స్పందించారు. శ్రీనివాసరావు సెల్‌ఫోన్ లొకేషన్ ద్వారా అతడు మధిర రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు గుర్తించారు. మధిర పట్టణ ఎస్సై చంద్రశేకర్‌రావు, బ్లూకోల్ట్ సిబ్బంది కొండా, మల్లికార్జున్ తదితరులు మధిర రైల్వే స్టేషన్‌లో శ్రీనివాసరావును పట్టుకున్నారు. అతడిని మధిర పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కొడుకుకు అప్పటించారు.

నేడు 'నామా' జన్మదిన వేడుకలు: బీఆర్ఎస్

ఎర్రుపాలెం, మార్చి 14: ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఎర్రుపాలెంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీకి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, అనుబంధ సంఘాల బాధ్యులు విజయవంతం చేయాలని కోరారు.

కంచికచర్ల మేరికి నివాళి

మేరి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ముళ్లపాటి సీతారాములు

వైరాటౌన్, మార్చి 14: టీఆర్ఎస్ మండల నాయకుడు కంచికచర్ల నాగేశ్వరరావు తల్లి మేరీ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు అష్టగుర్తి వెళ్లి మేరీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు మద్దెల రవి, నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, సైదా, తోట కూర వీరబాబు యాదవ్ తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కల్లూరు బ్రాంచ్ వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని చింతకాయల వెంకటరమణ, W/o. కృష్ణ, వయస్సు: 39 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం: 4-70/6, అన్నారుగూడెం గ్రామం, తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎఱువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన నిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాకు యింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్టార్, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు, సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామపంచాయితీ, అన్నారుగూడెం రెవిన్యూ గ్రామంలోగల పిస్తీర్లు. 154-84 చ॥గజములకు సమానమగు 129.44 చ॥మీటర్లు నివేశన స్థలము మరియు సదరు స్థలము గ్రామకంఠం డోర్ నెం. 4-89/2 (Asst.No. 1353) ఇంటి నెంబరు గల ఆర్.సి.సి. బిల్డింగు వైశాల్యం. 128.00 చ॥అడుగులు మరియు ఇందు గల విద్యుత్ ఫిట్టింగ్స్ సమస్త ఫిక్చర్స్ యుక్తముగా డాక్యుమెంట్ నెం: 246/2025, గల స్థిరాస్తినకు హద్దులు తూర్పు: గ్రామపంచాయితీ రోడ్డు పడమర: జప్పల వెంకటి గారి ఇల్లు ఉత్తరము : నడక దారి, దక్షిణము : లింగం రాఘవులు గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మూడో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

వైరాటౌన్, మార్చి 14: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంత వరకు ప్రభుత్వ నియామకాలు చేపట్టవద్దని, ప్రభుత్వ ఫలితాలు ఆపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వైరాలోని రింగు రోడ్డు సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారానికి మూడో రోజుకు చేరాయి. ఈ దీక్షా శిబిరాన్ని వైరా మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కోటి మాదిగ, మండల ఇన్‌చార్జి కలిసా రమేశ్‌మాదిగ, పీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు వెంకన్న మాదిగ, జిల్లా కార్యదర్శి కంచర్ల వెంకటేశులు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి బాబు రావు మాదిగ, మోదుగు రమేశ్ మాదిగ, నాయకులు పాల్గొన్నారు.

చిరంజీవికి పురస్కారం పట్ల హర్షం

ఖమ్మం, మార్చి 14 : ప్రముఖ సినీ హీరో చిరంజీవికి యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతిష్ఠాత్మక లైఫ్ టైం అచీవ్‌మెంట్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ సర్వీస్ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సినిమా హీరోగా లక్షలాది మంది ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొని మెగాస్టార్‌గా కీర్తించబడుతున్న చిరంజీవి బ్లడ్, ఐ బ్యాంకులు నెలకొల్పి విశేష సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీన లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకోనున్న చిరంజీవికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

రేపు నెలనెలా వెన్నెల

ఖమ్మం, మార్చి 14 : ఈ నెల 16వ తేదీ ఆదివారం నెలనెలా వెన్నెల 92వ కార్యక్రమం ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6గంటలకు ఉంటుందని నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు, కే. దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, నామా లక్ష్మీనారాయణ, వేముల సదానంద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ నాటిక ప్రదర్శన, నటరాజ నాట్యనికేతన్ ఆచార్య మాధవరావు ఆధ్వర్యంలో చిరంజీవి నామ ప్రణవిక నాట్యం, అభినయ రుద్ర నాట్యాలయం నాట్య గురువు ఫనీల్ కణతాల శిష్య బృందంతో భరత నాట్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు నున్నా నాగేశ్వరరావు, ఆత్మీయ అతిథులుగా మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ళ ప్రవీణ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వెచ్చా రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు, పుర ప్రముఖులు, కళాకారులు, కళాభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కేయూ దూరవిద్య ప్రవేశాలకు 25వరకు గడువు

ఖమ్మం, మార్చి 14 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్(గతంలో ఎస్‌డీఎల్‌సీఈ)లో 2024-25 విద్య సంవత్సరానికి రెండోవిడత డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి.గోపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం జనరల్, కంప్యూటర్స్, బీబీఏ, బీఎస్సీ మ్యాథ్స్, బ్యాచలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పీజీ కోర్సుల్లో ఎంఏ తెలుగు, ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, రూరల్ డెవలప్‌మెంట్, సోషియాలజీ, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్, ఎంకామ్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎన్విరాన్మెంట్ సైన్స్, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్, డిప్లొమా కోర్సులతోపాటు మొత్తం 43కోర్సుల ప్రవేశాలకు ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వాటిని స్వీకరించనున్నట్లు తెలిపారు. ఫీజు, అర్హతలు తదితర వివరాలకు అధ్యయన కేంద్రం సెల్ నెంబర్ 9849250633, 8008811998, కేయూ దూరవిద్య కేంద్రం వెబ్ సైట్ ఎస్‌డీఎల్‌సీఈకేయూ.కో.ఇన్‌లో సంప్రదించాలని వివరించారు. యూజీసీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బోర్డ్, ఆన్‌లైన్ డిస్టెన్స్ లెర్నింగ్ సంస్థల నిబంధనలు, యూనివర్సిటీ చట్టం మేరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అమానుషం: బీఆర్ఎస్

నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముదిగొండ, మార్చి 14: మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం అమానుషమని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన వ్యక్తం చేస్తూ ముదిగొండ మండలంలోని ముత్తారంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. శాసనసభలో ప్రశ్నించే గొంతును నొక్కడం అప్రజాస్వామికమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీలను ప్రశ్నిస్తున్న వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. సభా సంప్రదాయాల గురించి వివరిస్తుంటే మంత్రులు రాద్ధాంతం చేయడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు బంక మల్లయ్య, మూల శ్రీను, అమరగాని రామారావు, బాబు, నాదెండ్ల లక్ష్మయ్య, బంకా నాగేశ్వరరావు, గుంజ రాము, రమేశ్, ప్రభాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

సత్తుపల్లిటౌన్, మార్చి14: పట్టణంలోని ద్వారకాపురం 7వ లైన్‌లో గల శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయానికి శ్రీపాదు వసంత్, సునీత కుటుంబ సభ్యులు శుక్రవారం ఆలయ నిర్మాణ బాధ్యులకు రూ.1,11,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, వందనపు సత్యనారాయణ, గ్యాస్ ప్రతిష్ఠ కమిటీ చైర్మన్, దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి, చైర్మన్ సోమిరెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ ద